


**నిత్యావసర ధరలు తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 27 జూన్, 2024 | పేజీలు : 04


# అంతర్ జిల్లా బైక్ దొంగ అరెస్టు



### 19 బైక్‌లు స్వాధీనం
### సిద్ధపేట పోలీస్ కమిషనర్ అనురాధ

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** అంతర్‌జిల్లా బైక్ దొందను అరెస్టు చేసి , 19 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ వెల్లడించారు. బుధవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిజమాబాద్ జిల్లా మక్లూర్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన కుమ్మరి సాయి కుమార్ (26) సిద్దిపేట జిల్లా కేంద్రంలో గత మార్చి 26న గణేశ్‌నగర్‌లో వితకాల రవికుమార్‌కు చెందిన ఎపి 23జి 2455 నెంబర్‌గల బైక్‌ను చోరి చేసినట్లు తెలిపారు. దీంతో రవికుమారు సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో బైక్ దొంగల కొరకు ప్రత్యేక సిద్దిపేట వన్‌టౌన్ సిఐ నేతృత్వంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈక్రమంలో బుధ వారం వన్‌టౌన్ పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో కుమ్మరి సాయికుమార్ అనుమానస్పదంగా సంచరిస్తుండటంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా ద్వీ చక్ర వాహనాలు చోరీ చేస్తున్న విషయం వెలుగుచూసింది. కుమ్మరి సాయి కుమార్‌ను పూర్తి స్థాయిలో విచారించగా వివిధ జిల్లాలో చోరీ చేసిన 19 బైక్‌ల విషయం వెల్లడించినట్లు తెలిపారు. పోలీసులు చోరీ చేసిన 19 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సిద్ది పేట గణేశ్‌నగర్‌లో మార్చి 24న చోరీ చేసిన బైక్‌ను బుధవారం విక్రయించేందుకు సిద్దిపేట మీదుగా వెళ్తుండగా వన్ టౌన్ సిఐ లక్ష్మి బాబు బృందం అరెస్టు చేసి 19 ద్వీచక్ర వాహనాలతో పాటు 45 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిపి వెల్లడించారు. అంతర్ జిల్లా బైక్ దొంగ కుమ్మరి సాయికుమార్‌ను అరెస్టు చేయటంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐలు లక్ష్మి బాబు, ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ నర్సింహ రావు, సిసిఎస్ సిబ్బంది యాదగిరి, కిషన్, కనక రాజు, భూమలింగం, యాదగిరి, ఐటి కోర్ శ్రీకాంత్‌లను అభినందించి, రివార్డు అందచేస్తానని ప్రకటించారు. ఈసమావేశంలో అడిషనల్ డిసిపి మల్లారెడ్డి, ఏసిపిమధు, సిఐ లక్ష్మి బాబు, ప్రవీణ్‌కుమార్‌లు తదిరతులు పాల్గొన్నారు.

# వినోదం కోసం వెళ్లితే.. జేబులకు చిల్లులు

### సింగిల్ థియెటర్లలో నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల బాదుడు
### పట్టించుకోని అధికార యంత్రాంగం

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** పెద్ద హీరోల సినిమాలు విడుదల అయితే.. ప్రభుత్వ అనుమతితో అదనపు షోలు, అదనంగా టికెట్ ధరలు పెంపు సాధరణం కాని..నిబంధనల మేరకు కాకుండ సిద్దిపేట జిల్లాలో కొన్ని థియెటర్లలో తమ ఇష్టానురీతిలో టికెట్ ధరలు పెంచి ప్రేక్షకుల జెబులకు చిల్లులు పెడుతున్నారు. సిద్దిపేట జిల్లా పరిధిలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల పరిధిలో 15 సినిమా థియేటర్లు ఉండగా కొన్ని థియేటర్లు మూత పడటంతో కేవలం 10 వరకు నడుస్తున్నట్లు సమాచారం. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఐదు థియెటర్లు ఉండగా రెండు మూతపడటంతో మూడు నడుస్తున్నాయి. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న థియేటర్లు సింగిల్ స్ర్కీన్ థియేటర్లు మాత్రమే.. ఈనెల 27న గురువారం ప్రముఖ హిరోకు చెందిన కల్కి సినిమా విడుదల కానుంది. రాష్ట్ర ప్రభుత్వం సినిమా టికెట్ ధరలకు పెంపుకు అనుమతి ఇచ్చింది. సింగిల్ స్కీన్ థియేటర్లలో రూ. 75, మల్టిప్లెక్స్‌లో రూ. 100 వరకు పెంచుకోవచ్చునని అనుమతి ఇచ్చింది. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ని మూడు థియేటర్లలో సాధరణ రోజుల్లో బాల్కనీ రూ. 110, అప్పర్ క్లాస్ రూ.90, లోయర్ క్లాస్ రూ. 50 చొప్పున విక్రయిస్తారు. ఇంతవరకు బాగానే ప్రముఖ హిరోల కొత్త సినిమాలు విడుదలైనప్పుడు మాత్రం టికెట్లు ధరలు మల్టిప్లెక్స్‌లకు మించి పెంచుతున్నారు. నిబంధనల ప్రకారం సాధరణ రోజుల్లో రూ110 ఉంటే సింగిల్ థియేటర్లలో అదనంగా 75 రూపాయలు పెంచితే రూ. 185 లకు బాల్కానీ టికెట్ పెంచుకోవాలని, కాని మల్టిఫ్లెక్స్‌కు మించి రూ. 250 వసూలు చేస్తున్నారు. రూ 75 పెంచాల్సి రూ. 140 పెంచి టికెట్లు విక్రయిస్తుండటంతో వినోదం కోరకు వెళ్లే ప్రేక్షకులు విధిలేని పరిస్థితిలో అదనపు డబ్బులు చెల్లిస్తున్నారు. అప్పర్ క్లాస్‌లో 175 రూపాయలు, లోయర్ క్లాస్‌లో 80 రూపాయలకు టికెట్లు విక్రయిస్తున్నారని సినీ ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభిమాన హిరో సినిమాకు వెళ్లితే తమ జేబులు గుల్లా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడుగా వాహనాల పార్కింగ్, తినుబండరాలపై అదననంగా వసూలు చేస్తున్నారు. ఈవిషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అధిక ధరలకు టికెట్లు విక్రయాలపై చర్యలు తీసుకోవాలని సినీ ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.




# మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత



### ములుగు జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** మారక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరిష్ ఐపిఎస్ ఆధ్వర్యంలో ములుగు ఏరియా ఆసుపత్రి వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో గల వివిధ పాఠశాలు, కళాశాలల నుండి విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న చాలా వరకు నేరాలు మత్తు పదార్థాలకు బానిస అయిన వారు చేసినవే అని మత్తు పదార్థాలు ఉపయోగించడం ద్వారా యువత తమ యొక్క ఉజ్వల భవిష్యత్తును కోల్పోతున్నారని యుక్త వయస్సులో తెలిసి తెలియన వివిధ ప్రభావాల వలన చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకాశం ఉంటుందని చెడు అలవాట్లను ప్రయత్నించకూడదు. మంచి అలవాట్లను మాత్రమే ప్రయత్నించాలని తద్వారా ఉన్నత స్థాయికి రాగలుగుతారని తెలిపారు. డ్రగ్స్‌ను కట్టడి చేయడం నివారించడం నిర్మూలించడం అని గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరా ఎక్కడైనా ఉంటుందో సరైన విధంగా సమాచారాన్ని రాబట్టడం, విస్రృత స్థాయిలో వాహన తనిఖీలు చేయడం జరుగుతున్నదని కాలేజీలు స్కూల్స్ ప్రాంతాలలో పోలీస్ నిఘాను ఉంచడం జరుగుతుందని ఎస్‌పి తెలిపారు. అందరూ కలిసి పనిచేస్తే మాదక ద్రవ్య రహిత సమాజంగా మార్చవచ్చునని ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఒక సైనికుని వలే పోరాడాలని కోరుతూ పోలీస్‌శాఖకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, ఏటూరునాగారం ఎస్‌పి మహేష్ గితే ఐపిఎస్, జిల్లా వైద్యాధికారి అప్పయ్య, డిఎస్‌పి ములుగు రవీందర్, ములుగు సిఐ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పస్రా ఎస్ఐ కమలాకర్, మంగపేట ఎస్ఐ సూరి, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అంటువ్యాధులు ప్రబలే కాలం తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబల కుండా చేపట్టాల్సిన నియంత్రణ చర్యలపై పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఐసిడిఎస్, బిసి, ఎస్సి, గిరిజన సంక్షేమ,విద్యా, డిఆర్డిఏ,మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఈ కాలంలో దోమలు వ్యాప్తి వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు సోకే అవకాశముందని అన్నారు. గత సంవత్సరం 18 డెంగీ, 14 మలేరియా కేసులు నమోదయ్యాయని, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 4 మలేరియా కేసులు నమోదయినట్లు తెలిపారు. జ్వరాలు ప్రబలే ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు వైద్య క్యాంపులు నిర్వహించి జ్వరాలు నియంత్రణకు చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. పంచాయతి, మున్సిపల్ పరిధిలో క్రమం తప్పక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధముగా పంచాయతీ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంచినీటి కలుషితం వల్ల డయేరియా ప్రబలే అవకాశం ఉందని, మంచినీటి పైపులు లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలని, సురక్షిత మంచినీరు సరఫరా చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా క్రమం తప్పక 1, 11, 21 తేదీల్లో మంచినీటి ట్యాంకులను పరిశుభ్రం చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మహిళా శిశు సంక్షేమ అధికారి నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ అధికారి శైలజ, డిఆర్డిఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లాలోని శామీర్ పేట గ్రామంలోని అంగన్వాడి2 కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని పిల్లలకు అందించే ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించి చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆహారం వండే వంట పాత్రల విషయంలో పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రతి రోజు కొలత ప్రకారంగా గుడ్డు ఉండే విధంగా సరిచూసుకోవాలని, ప్రతి రోజు గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు సక్రమంగా అందించాలన్నారు. అదేవిధంగా సీడీపీవోలు, సూపర్‌వైజర్‌లు ఈ అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పరిశీలించాలని అలాగే పిల్లల బరువు, ఎత్తు కొలతలు వందశాతం ఉండే విధంగా చూడాలని సూచించారు. ఈ పర్యవేక్షణలో ఆయన వెంట డీడబ్ల్యూవో జయంతి, సీడీపీవో రమాదేవి, అంగన్వాడి టీచర్ స్వరూప, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/చిట్యాల :** మండల కేంద్రంలో సిపిఐ మండల మహాసభను పసరగొండ మహేందర్ అధ్యక్షతనలో నిర్వహించిన మండల మహాసభకు సిపిఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ హాజరై కమిటీని సిపిఐ నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన కమిటీ కార్యదర్శిగా కే లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి జేరిపోతుల ఓదెలు, సంపత్,కార్యవర్గ సభ్యులు గా భూపతి, తిరుపతి, బైకని భాగ్య, బాలరాజు, పాలకుర్తి బిక్షపతి,గద్దల భద్రయ్య, బండారి వజ్ర, ఎస్.రాజ పోశయ్య, సారా లక్ష్మి, తోపాటు 21 మంది కౌన్సిల్ మెంబర్లను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/సంగెం :** నేడు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కళావతి అధ్యక్షతన జరునుందని ఎంపీడీఓ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారులు తమ నివేదికలతో హాజరుకావాలని, అలాగే ఎంపీటీసీలు, సొసైటీ ఛైర్మన్మ సకాలంలో హాజరు కావాలన్నారు.

## యువత చదువుపై మక్కువ చూపాలి

**ప్రజాపక్షం/వాజేడు :** యువత చదువులపై మక్కుల చూపాలని కాపెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఐటిడిఏ జెడిఎం కొండలరావు అన్నారు. వాజేడు మండలంలోని గణపురం గ్రామంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించి ఐటిడిఏ నుండి వచ్చే పథకాలపై అవగాహన కల్పించి యువతకు జాబ్ మేళాలో ఉన్నటువంటి ప్రాజెక్టుల గురించి తెలిపారు. అలాగే ఐటిడిఏలో ఉన్నటువంటి స్కీమ్స్‌కు ఒక్కొక్క దాని గురించి వివరించారు. యువత చదువులో రాణిస్తే భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు, వెంకటాపురం మండలాల కోఆర్డినేటర్లు కామేష్, హనుమంత్, స్వరూప, ప్రసాద్, భాస్కర్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలను తగ్గించాలి

### సిపిఐ నియోజకవర్గ ఇంచార్జీ సదాలక్ష్మి

**ప్రజాపక్షం/పరకాల :** పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని సీపీఐ పరకాల నియోజకవర్గ ఇంచార్జీ, మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదాలక్ష్మి అన్నారు. బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ధరల పెరుగుదలకు నిరసనగా చేపట్టిన ధర్నాలలో భాగంగా పరకాల నియోజకవర్గ కేంద్రంలో జరిగిన నిరసన ధర్నా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ ఇంచార్జీ సదాలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధ్కిరంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పెరిగిన ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. తక్షణమే పెంచిన ధరలను నియంత్రించే చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/శాయంపేట :** పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని సిపిఐ ఆద్వర్యంలో శాయంపేట మండల కేంద్రంలో బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి మాట్లాడుతూ ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కూరగయలతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బత్తిని సదానందం, అనుకారి అశోక్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ మహిళకు చికిత్స విజయవంతం




**ప్రజాపక్షం/హనుమకొండ:** హైటెక్ సిటీ యశోద హాస్పిటల్‌లో మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ మహిళలకు విజయవంతమైన చికిత్స అందించినట్లు సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ నాగార్జున మాటూరు తెలిపారు. బుధవారం హనుమకొండలోని యశోద హాస్పిటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. వరంగల్ జిల్లాకు చెందిన 38సంవత్సరాల మహిళ శైజజాదుండి శ్వాసబోభము, కడుపునొప్పి శరీర నొప్పుల లక్షణాలతో మే 9న హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. అడ్మిట్ తర్వాత హాస్పిటల్ వైద్య సిబ్బంది అనేక వైద్య పరీక్షలు నిర్వహించగా మూత్రపిండాలు, కాలేయం, గుండె పనిచేయకపోవడం మయోకార్డిటెస్ లాంటి సమస్యలతో మల్టీ అర్గాన్స్ ఫెయిల్యూర్ కారణంగా వెంటిలేటర్ ప్రోన్, వెంటిలేటర్ యాంటి మైక్రోబియల్స్ సపోర్టివ్ ద్వారా చికిత్స ప్రారంభించారు. యశోద హాస్పిటల్ క్లినికల్ డైరెక్టర్ మల్టీ డిసిప్లినరీ ట్రీట్‌మెంట్ విధానానికి నాయకత్వం వహించి వైద్య బృందం నెఫ్రాలజీ, హెమటాలజీ, కార్డియాలజీ గ్యాస్ 2 ఎంట్రాలజీ సంరక్షణ అందించడమే కాక ఇంట్రా వీణాస్ యాంటీ బయోటిక్స్ సహాయక చర్యలు అందించామన్నారు. యశోద హాస్పిటల్ క్లినికల్ డైరెక్టర్ మల్టీ డిసిప్లినరీ ట్రీట్‌మెంట్ అందించేందుకు యశోద హాస్పిటల్‌లోని బృందం కట్టుబడి ఉంటుందన్నారు. శైలజ చికిత్సకు స్పందించడమే కాక స్థిరమైన స్థితిలో అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం మందులను వినియోగించి సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జీ అయ్యారని సంతోషం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మేనేజర్ ఎస్. నరేష్, అసిస్టెంట్ మేనేజర్ ఏ.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌పై ప్రత్యేక శ్రద్ధ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఈనెల 25 నుండి జులై 2వరకు జరుగనున్న సానీటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహణ ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నట్లు జిల్లా పంచాయితీ అధికారి లక్ష్మీ రమాకాంత్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్‌లో గ్రామస్తులు భాగస్వాములు కావాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగంతో ఎదురవుతున్న అనార్థాల దృష్ట్యా ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా వారం రోజుల పాటు సానీటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామాలలో ప్రతిరోజు రోడ్లు శుభ్రం చేయాలని, గుంతలలో నీరు నిల్వ ఉండకుండా పూడ్చివేయాలని అధికారులను ఆదేశించారు. మండలంలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో బుధవారం పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు మురుగునీటి కాలువలను శుభ్రంచేయగా ఆయన పరిశీలించి పలు సూచనలు చేసారు. అనంతరం గ్రామంలోని నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్ పరిశీలించి, గ్రామపంచాయితీలోని రికార్డులను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ నాగరాజు, పంచాయితీ కార్యదర్శులు జంగం పూర్ణచందర్, గుడికందుల మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీలను వెంటనే రద్దు చేయాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇసుక క్వారీలను వెంటనే రద్దు చేయాలని బుధవారం ప్రజా సంఘాల నాయకుల అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రాన్ని లిందిచినట్లు లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ తెలిపారు.మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో పంకెన 1,పలిమెల 2,అంబటర్ పల్లి 2,3,4,పెద్దంపేట కార్వరీలలో నిబందనల ప్రకారం కూలీలతో న్విహించాల్సిన పనులను భారీ యంత్రాలతో నిర్వహిస్తూ పేద ప్రజల పొట్ట కొడుతున్నారని అన్నారు.ప్రభుత్వ నిబందనలకు అనుగుణంగా నిర్వహించాడానికి టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు పేద ప్రజలకు ఉపాధి కల్పించకుండా ఇసుకను యంత్రాలతో ఒడ్డుకు డంపుచేస్తున్నారని స్థానిక దళారులతో కలిసి గిరిజన,ఎస్సీబీసీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.నిరక్షరాస్యులైన పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సమగ్ర విచారణ జరిపి పేదలకు ఉపాధి కల్పించాలని లేని పక్షంలో క్వారీలను రద్దు చేయాలని వినతి పత్రంలో వివరించామని అన్నారు. ప్రజా సంఘాల నాయకులు ఆదివాసీ హక్కుల పోరాట సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు గొరిగె కిరణ్‌కుమార్,నాయకపో డు సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పో చయ్య,మాల మహానాడు జిల్లా కోఆర్డినేటర్ బొబ్బిలి రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన రాజేష్ ఖన్నా



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హన్మకొండలోని హరిత హోటల్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ నాయకులతో మురళి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భేటీ అయ్యారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు సంబంధించి 510 జీవోలో 4వేల ఉద్యోగులకు అన్యాయం జరిగిందని, వారికి వెంటనే న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర సంపత్ కుమార్,ఓ సందీప్ కుమార్, మురళి,పృథ్వీ,అజ్మీర విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/పర్వతగిరి :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, ఖిలా వరంగల్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ. 63.07 లక్షల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తహసీల్దారు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా గిరిజన విద్యార్థిసంఘం నాయకుడు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌ను బుధవారం లంబాడ హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా ఇంచార్జి, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కొర్ర రాజేందర్ నాయక్ డీసీపీని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిశాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో జనగామ జిల్లాలో నెలకొన్నటువంటి సమస్యలు, గిరిజనుల అభివృద్ధి, వారి స్థితిగతుల గురించి ఆయన చర్చించడం జరిగింది.

## పార్లమెంట్ ముట్టడికి తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** నీట్ పత్రాలు లీక్ అవ్వడానికి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బివి శ్రీనివాస్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు శివసేన రెడ్డిల పిలుపుమేరకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డిల సూచనల మేరకు ఈనెల 27వ తేదీన జరుగబోవు పార్లమెంట్ ముట్టడికి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు బుధవారం ఢిల్లీకి తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, వివిధ మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, బిసు హరికృష్ణ, పయ్యావుల ప్రవీణ్, దూదిమెట్ల యాలన్న, బానోతు అభిరామ్, తదితరులున్నారు.

# అసైన్డ్ భూమిపై హక్కును కల్పించి ఆదుకోవాలి




**ప్రజాపక్షం/రాయపర్తి :** ఆర్థికంగా చితికిపోయిన మాకు మండల కేంద్రం శివారులో అసైన్డ్ భూమిపై హక్కును కల్పించి తమను ఆదుకోవాలనీ,తప్పుడు ధ్రువ పత్రాలతో భూమిని పట్టా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మండల కేంద్రానికి చెందిన జేరిపోతుల యాకయ్య, జేరిపోతుల నరేందర్ బుధవారం మండల కేంద్రంలోని మండల మేజిస్ట్రేట్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం శివారులో 52/1/ఏ సర్వే నెంబర్ లో గత ప్రభుత్వం మా తాతకు, వారి అన్నదమ్ములకు చెరి 16 గుంటల చొప్పున వ్యవసాయం చేసుకోవడానికి కేటాయించిందని తెలిపారు. కాలక్రమేన భూమిని కొన్ని కారణాల వల్ల ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తెలిపారు. ఇప్పుడు తమ కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని వ్యవసాయం చేసుకోవడానికి తమకు అసైన్డ్ భూమిని కేటాయించాలని కోరారు. కొందరు వ్యక్తులు తప్పుడు ధ్రువ పత్రాలతో, పేర్లతో తమకు కేటాయించిన భూమిని అక్రమంగా పట్టా చేసుకోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చెందాల్సిన భూమిని అక్రమంగా పట్టా చేసుకోవాలని చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. తమ భూమి తమకు వచ్చేంతవరకు న్యాయపరంగా పోరాడతామనీ అన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట** :నర్సంపేట పట్టణ కేంధ్రంలోని ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్స్ డ్రెస్స అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యూ డివిజన్ సహాయ కార్యదర్శి కొమ్ముక రవి, యూఎస్‌ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి సమ్మెట వర్షన్, ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సిద్దులు డిమాండ్ చేశారు. నర్సంపేట ఎంఆర్‌సి కార్యాలయంలో సిఆర్‌పి భరత్‌కు వినతిపత్రాన్ని అందంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారులు స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,యూనిఫాం విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలల సీజన్ చేయాలనిడిమాండ్ చేశార. ఈకార్యక్రమంలో నాయకులు రాకేష్, మధు, అనిల్, నరేష్, గోపి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బిట్స్

## కాలం చెల్లిన వాహనాలతో వ్యాపారం

## బిట్స్ పాఠశాలపై చర్యలేవి?

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ములుగు జిల్లా కేంద్రంలోని బిట్స్ పాఠశాల యజమాని స్క్రాప్‌కు పోయే బస్సులు నడుపుతూ అందులో స్కూల్ విద్యార్థులను తీసుకెళ్తున్నారు. ఆ స్కూల్ ప్రారంభం అయినప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి రోజు విద్యార్థులకు స్క్రాప్‌కు పోయే బస్సులు నడుస్తున్నట్లు తెలుస్తుంది. విద్యార్థుల ప్రాణాలు ఏమైనా పర్వాలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ఇంత నిర్లక్ష్యం వహిస్తున్న బిట్స్ స్కూల్ యజమానిపై చర్యలు తీసుకోవాలని పలువురు అంటున్నారు.

**వామ్మో బాలాజీ.. కార్పొరేట్‌లో కంపు**

ములుగు జిల్లా కేంద్రంలో బిట్స్ స్కూల్ సంబంధించిన వాహనం ఏపి 36X6142 గల వాహనం కొన్ని సంవత్సరాలుగా నడపడం వలన వాహన కాల పరిమితి అయిపోయినప్పటికి బిట్స్ స్కూల్ యజమాని ఆ వాహనాన్ని నడుపుతూ అందులో విద్యార్థులను తరలిస్తున్నట్లు తెలుస్తుంది. అది చూసిన ఆర్‌డిఓ అధికారులు ఆ వాహనాన్ని పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కాల పరిమితి చెల్లిన వాహనాన్ని నడుపుతూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న స్కూల్ యజమానిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అంటున్నారు. దాదాపు ఆ వాహనంలో 42 నుండి 50 మంది విద్యార్థులు ఆ వాహనంలో వస్తుంటారు. అంత మందికి ఏదైనా జరిగితే పట్టించుకునే వారెవరు కాల పరిమతి లేని వాహనాన్ని నడుపుతూ నిర్లక్ష్యం వహించిన స్కూల్ యజమానిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.




**ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను నడిపితే చట్టపరమైన చర్యలు : సిరాజ్ ఉర్ రెహమాన్**



ములుగు జిల్లాలో ప్రయివేట్ స్కూల్ యజమానులు కాల పరిమితి లేని బస్సులను ఫిట్‌నెస్ బస్సులను నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆర్‌టిఓ ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్ అన్నారు. అలాగే ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బిట్స్ స్కూల్ యజమాని కాలపరిమితి అయిపోయిన బస్సులు నడుపుతూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించినట్లు సమాచారం. అందువలన ఆ బస్సులను అదుపులోని తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# హత్యాయత్నం కేసులో ముగ్గురికి రిమాండ్



**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలంలోని ముదిగొండకు చెందిన ఎట్ల ఉప్పలయ్య(60) ఉప్పలయ్య రెండవ భార్య కుమారుడు, కోడలు ఈ నెల 25న హత్యాయత్నం చేశారని ఫిర్యాదు చేయడంతో విచారణ జరపామని ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఉప్పలయ్యకు ఇద్దరు భార్యలు తను సంపాదించిన ఆస్తి మొత్తం ఇద్దరు భార్యలకు వారి పిల్లలకు సమానంగా పంపిణీ చేశారు. అయితే 30 గుంటల భూమి తన వద్ద ఉంచుకున్నాడు. ఈ క్రమంలో ఇరువురు భార్యలు, వాళ్ళ సంతానం 30 గుంటల భూమి విషయంలో ఎప్పుడు తగాదా పడుతూ ఉండేవారని అయితే రెండవ భార్య యాకమ్మ తన కొడుకు అశోక్, కోడలు హేమలత, ముగ్గురు ఉప్పలయ్యకు తెలియకుండానే తన భూమిలో కొలతలు చేపిస్తుండడంతో అడ్డగించిన ఉప్పలయ్యను తాళ్లతో కాళ్లు, చేతులు కట్టేసి లాక్కెళ్ళి హత్యాయత్న ప్రయత్నం చేశారని, ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేయడంలో విచారణ చేసి ముగ్గురిపై 307 సెక్షన్ క్రింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి భూమి, ఆస్తి, తగాదాలున్న సామరస్యంగా పరిష్కరించుకోవాలని లేదా న్యాయస్థానం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని క్షణికమైన ఆవేశంలో దాడులు లాంటివి చేసిన వారిని చట్టం వదిలి పెట్టదని ఆయన అన్నారు.

# ఇంకెన్నాళ్లీ అక్రమ కేసులు

## వామపక్ష నేతలు గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్ నిర్మాణానికి నాడు జిల్లా కేంద్రంలోని సాలార్ తండా గిరిజన రైతుల భూములు అక్రమంగా లాక్కుంటుంటే సిపిఐ సిపిఎం నేతలు అండగా నిలిచి గిరిజన రైతుల కోసం ఉద్యమిస్తే అక్రమంగా కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని అన్నారు. నాటి పోరాటం దృష్ట్యా గిరిజన రైతులకు ఎకరాకు 21 లక్షల నష్టపరిహారం చెల్లించారన్నారు. ఇది పోరాట ఫలితంగా రైతులకు దక్కిన ప్రతిఫలం అన్నారు. అయినా ఇంకా వామపక్ష నేతలు రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయడంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేయలేదన్నారు. వచ్చిన నూతన ప్రభుత్వం అయినా అక్రమ కేసులను ఎత్తివేయాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్ కోసం భూమి ఇచ్చిన ఇంకా కొంతమంది రైతులు ఇప్పటికీ నష్టపరిహారం రాక కోర్టుల చుట్టూ ప్రదిక్షణాలు చేస్తున్నారన్నారు. వారికి కూడా నష్టపరిహారం అందించి న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా నేతలపై రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నేడు కోర్టుకు హాజరైన వారిలో బానోతు మంగ్యా ధారావత్ బాలు భూక్యా వీరు భూక్య సురేందర్ హాజరైనారు.

# వర్షాకాలంలో అప్రమతంగా ఉండాలి



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** వర్షాకాలంలో అప్రమతం గా ఉండాలిని ఐటిడిఎ పిఓ చిత్ర మిశ్రా అన్నారు. గ్రామీణ అటవీ ప్రాంతంను ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఎ ఏటూరునాగారం చిత్ర మిశ్రా బుధవారం కన్నాయిగూడెం మండలం లోని ఐలాపూర్ మారుమూల గ్రామాన్ని సందర్శించి పాఠశాలలో మరమ్మతు పనులు గ్రామంలోని కనీస సౌకర్యాలను పరిశీలించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలను మాజీ సర్పంచ్, గ్రామస్తులతో కలిసి సందర్శించి పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, స్టాక్ లభ్యత, కేంద్రానికి వచ్చే చిన్నారులపై ఆరా తీశారు. వర్షాల కారణంగా రవాణా అవసరం ఉంటుందని అంగన్‌వాడీ టీచర్లు నివేదించారు. ఈ విషయంలో 3 నెలల స్టాక్‌ను సాధారణంగా సబ్ డిపోకు నిర్దిష్టంగా అంగన్‌వాడీ కేంద్రానికి మార్చడానికి జిసిసి వాహనాన్ని ఏర్పాటు చేయాలని జిసిసి మేనేజర్‌ను ఆదేశించారు. అలాగే పాఠశాలలో మరమ్మతు పనులు చేపట్టి సంబంధిత ఇంజనీర్‌తో సమన్వయం చేసుకుని ప్యాచ్ వర్క్‌లు, కిచెన్ షెడ్ లెవలింగ్, మరుగుదొడ్ల మరమ్మతులు, సెప్టిక్ ట్యాంక్ లీకేజీలు, వెంటనే చేపట్ట ఇప్పటికే ఉన్న ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌కు ఏటీడీవోతో సమన్వయం చేసుకుని మరమ్మతులు చేయాలని హెడ్‌మాస్టర్‌కు సూచించారు. ప్రాజెక్ట్ అధికారి తో సంభాషణలో కొండాయి నుండి ఐలాపూర్ వరకు రోడ్డు ప్యాచ్ వర్క్స్, బోర్ వెల్ ఫ్లషింగ్, బిఎస్ఎన్ఎల్ టవర్ ఆపరేషనల్ మరియు డిప్యూటీ ఈఈ ఎన్‌పిడిసిఎల్ సమన్వయంతో విద్యుత్ కనెక్షన్‌ను సర్పంచ్ అభ్యర్థించారు. ఇంకా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రేపు ఐలాపూర్ గ్రామాన్ని సందర్శించి, రాబోయే వర్షాకాలంలో రోడ్డు అత్యవసర మరమ్మతులను అంచనా వేయడానికి సంబంధిత హెడ్ మాస్టర్ సమన్వయంతో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చివేయడమే కాకుండా పాఠశాలలో మరమ్మతు పనులను కూడా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మండల సభలో ఏకగ్రీవ తీర్మానం



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** గోవిందరావుపేట మండల సర్వ సభ్య సమావేశం ఎంపిపి సూడి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత జరిగింది. సమయంలో ప్రథమంగా లక్నవరం నీరు విడుదల చేయడం జరుగుతుందని మేడారం జాతరకు వచ్చే ఆదాయంలో సరస్సు మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించాలని మండల సభలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. రోజు రోజుకు మండలంలో కోతుల, కుక్కల పెరిగి గాయాలపాలై మృత్యువాత పడ్డ సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా కోతుల, కుక్కల దాడులను అరికట్టేందుకు మండల సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో స్థానిక తహసీల్దారు సృజన్‌కుమార్, ఎంపిడిఓ రామకృష్ణ, జడ్పిటిసి తుమ్మల హరిబాబు, ఐబి డిఈ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

# ఎంపిటిసిలను సన్మానించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/సదాశివపేట :** మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ యాద య్య కిష్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి బాగంగా పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. చివరి సర్వ సభ్య సమావేశం కావడంతో ఎంపిపిని ఎంపీటీసీలను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్ర జలకు పూర్తి స్థాయిలో మీ సేవలు అందిచారన్నారు. ప్రజలు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల సమస్యలపై స్పందిస్తూ ప్రజలకు చేరువై మళ్లి మీరే గెలిచి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుటున్నానని అన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన ఆత్మ కమిటీ చైర్మన్‌గా ప్రభు నియామకం



**ప్రజాపక్షం/కొండాపూర్ :** నూతన ఆత్మ కమిటీ చైర్మేన్‌గా తొగరి పల్లి గ్రామానికి చెందిన ఎల్లకొండ ప్రభును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం నాడు సంగారెడ్డి ఏడీ కార్యాలయంలో సంగారెడ్డి ఆత్మకమిటీ ఎడి మనోరమ్మ ప్రభుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మేన్ వై ప్రభు మాట్లాడుతూ ఆత్మ కమిటీ చైర్మేన్ కావడానకి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజనేయులు, గొల్లపల్లి పిఏసిఎస్ చైర్మేన్ శ్రీకాంత్ రెడ్డి , ఎంపిటీసీలు నర్సింహా రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

# కొహెడ వారంతా సంతకు వేలం

**ప్రజాపక్షం/కొహెడ:** కొహెడ వారంతా సంతకు వేలం వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొహెడ గ్రామ పంచాయతీ పాత భవనములలోని మూడు షట్టర్లు కిరాయికి ఇచ్చుటకు 27.06.2024 గురువారం ఉదయం 11 గంటలకు వేలం వేస్తున్నట్లు తెలిపారు.సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ జీపీ కొహెడ అకౌండ్ 62302055785 ఎస్‌బిఐ కొహెడ పేరు మీద షాపులకు యాభై వేల రూపాయల డీడీ తీసి ముందుగా జీపీలో సమర్పించాలన్నారు.లేదంటే నగదు ద్వారా కూడా చెల్లించవచ్చని,వారంతా సంత అంగడి వేలంకు లక్ష చెల్లించవచ్చు అన్నారు.ఒక డీడీ మీద ఒక షటర్ పొందడానికి మాత్రమే అర్హులు, మరొక షటర్ పొందాలనుకునేవారు అదనంగా మరొక డీడీని సమర్పించాల్సి ఉంటుందని, వేలం పాడి షట్లర్లు దక్కించుకున్నవారు పావలా 1/4 వంతు అమౌంటును తక్షణమే చెల్లించాల్సి ఉంటుందన్నారు.వేలం కాల పరిమితి 01.07.2024 నుండి 31.03.2025 వరకు మరిన్ని వివరాలకై పంచాయతీ కార్యదర్శి 8187000681 సంప్రదించగలరు

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## ఎస్‌పి చెన్నూరి రూపేష్




**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** అంతర్ జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు జిల్లా పోలీసు శాఖ, మహిళా శిశు వయోవృద్దుల సంక్షేమ శాఖల ఆద్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు అవగాహనకల్పించి ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోం అక్రమ రవాణాను నిర్మూలించడానికి జిల్లా నార్కోటిక్ అనాలసీస బ్యూరోను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ చేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మిషన్ పరివర్తన పేరుతో అంతర్ జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిలాల కలెక్టరేట్ కార్యాలయం నందు జిల్లా పోలీసు శాఖ మహిళ ,శిశు, వయోవృదుద్ల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోం అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ సర్వీస్, ఆథారిటీ రమేష్ ముఖ్య అతితిగా హాజరై విద్యార్థులను ఎడ్యుకేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ ఆథారిటీ రమేష్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎక్సైజ్ కమిషనర నవీన్ చంద్ర డిడబ్ల్యు ఓ లలిత కుమారి సిడబ్లు సి చైర్ పర్సన్ అల్లం రాజారెడ్డి రత్నం వివిధ పాఠశాలలకు చెందిన ఉపాద్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం / ఆత్మకూరు :** మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆత్మకూరు సీఐ క్రాంతి కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై మత్తులో దొంగతనాలు, దోపిడీలు, అత్యాచారాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం / వేలేరు** : మాదకద్రవ్యాలు వాడకంవలన యువత అత్యంత ప్రమాదాలకులోనై తమ జీవితాలను సైతం కోల్పోతున్నారని కెజిబివి (కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయం )స్పెషల్ ఆఫీసర్ స్రవంతి అన్నారు,బుధవారం వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లిలోని కస్తూర్భగాంధి బాలికల విద్యాలయంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి ఆద్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం సంధర్భంగా,డ్రాయింగ్ లాంటి తదితర విషయాల గూర్చి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యాయాముపాధ్యాయురాలు కిణ్‌మయి,తిరుమల,సుహాసిని పాఠశాల సిబ్బంది,విధ్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/లింగాలఘణపురం**: యువత చెడు అలవాట్లకు బానిస కావొద్దని మండల నోడల్ ఆఫీసర్ విష్ణు మూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది అంతర్జాతీయ మాదకద్ర




వ్యాల నిరోదక దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెడ్‌మాస్టర్ విద్యారాణి, శ్రీనివాస్, పరుశరాములు, శ్రీనివాసరావు, రాములు, శివప్రసాద్, కిష్టయ్య, సంపదయ, కానిస్టేబుల్ నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తొర్రూరు :** మాధవ ద్రవ్యాల అలవాటు దేశ భవిష్యత్తుకు ప్రమాదమని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, తొర్రూరు కోర్టు న్యాయమూర్తి మట్టా సరిత అన్నారు. బుధవారం ప్రపంచ మాధక ద్రవ్యాల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులచే నిర్వహించిన మానవహారం, అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్య అధిధిగా పాల్గొని మాట్లాడుతూ మాధక ద్రవ్యాలు ప్రస్తుత కాలంలో సామాన్య ప్రజలతో పాటు యువతను ఎంతో ప్రభావితం చేస్తూ యువత చెడు దారిలో వెళ్ళడానికి ప్రధాన కారణం అవుతున్నాయన్నారు. ఈసదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మి నారాయణ, మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము, మండల నోడల్ అధికారి మహంకాళి బుచ్చయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. ప్రవీన్ రాజు, కార్యదర్శి గణపురం రామక్రిష్ణ, ఎపిపి గణేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఉజ్వల భవిష్యత్తును మత్తుకు బానిసై నాశనం చేసుకోవద్దని కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం అంతర్జాతీయ మాదక దవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కౌడిపల్లి మండల కేంద్రంలో స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఎస్సై కరుణాకర్ రెడ్డి బుధవారం మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రామంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, హెచ్‌ఎం వెంకటస్వామి,విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి తెలిపారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు గురుకుల పాఠశాల నుండి విద్యార్థులు ర్యాలీగా నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించరు




మాదాకద్రవ్యాలను నిర్మూలించాలని విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పుష్పరాజ్, ఏఎన్‌ఎం శాంత, రవి పోలీస్ సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

**ప్రజాపక్షం/రామాయంపేట** : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్బంగా పోలీస్, ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో బుదవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణ పురవీదుల గుండా నిర్వహించిన ర్యాలీ అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈకార్యక్రమంలో సిఐ వెంకటరాజాగౌడ్, ఎస్ఐ రంజిత్‌తో పాటు ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బెజ్జంకి :** మారక ద్రవ్యాల నిర్ములకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఐ కృష్ణారెడ్డి సూచించారు.మారక ద్రవ్యాల నివారణ దినోత్సవం సంధర్భంగా బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ప్లకార్డులతో అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కళాశాల,పాఠశాల యజమానులకు సూచించారు. డ్రగ్స్ వలన కలిగే కలిగే అనర్థాలపై విద్యార్థులకు వ్యాస రచన,చిత్ర లేఖనం వంటి పోటీలను నిర్వహించి గేలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/శివ్వంపేట :** డ్రగ్స్‌ను నివారించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని శివ్వంపేట ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన శివ్వంపేటలో డ్రగ్స్ డే సందర్భంగా ఎస్సై మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ నివారణ గురించి అందరికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండలంలో ఎవరైనా డ్రగ్స్ తీసుకుంటున్నట్టు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, విధ్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** మాదక ద్రవ్యాల నిర్మూళన మనందరి బాధ్యత అని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. అంతర్జాతీయ డ్రగ్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది విద్యార్థులతో పట్టణంలో నూతన బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. డ్రగ్ వినియోగంపై కలిగే అనర్థాలు అనే అంశంపై పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన వ్యాసరచన, ఉపాన్యాసం, పెయింటింగ్ పోటీల్లో విజేతలకు సిపి ప్రశంస పత్రాలు అందచేశారు. పట్టణంలో అంబిటాస్ పాఠశాల విద్యార్థి ఆర్ వర్ష శ్రీ వ్యాసరచన పోటీల్లో మొదటి స్థానంలో నిలిచినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డిసిపి మల్లారెడ్డి, ఏఆర్ డిసిపిలురామచందర్‌రావు, సుభాష్ చంద్రబోస్, ఎసిపి మధు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి,సిఐలు విద్యాసాగర్, లక్ష్మి బాబు, ఉపేందర్, రామకృష్ణ , కిరణ్‌లు తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి** : మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ర్యాలీని సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మలు ప్రారంభించారు. సిద్దిపేట బాలికల జూనియర్ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన వీదుల మీదుగా పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్దాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులవు మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చెడు అలవాట్లకు బారిన పడకుండ మీకుంటు లక్ష్యాన్ని ఏర్పారచుకొని లక్ష్య సాదన దిశగా కృషిచేయాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ మాట్లాడుతూ విద్యార్థులు గోల్ ఎంచుకొని సాధించేందుకు క్రమశిక్షణతో కృషచేయాలన్నారు. చదువుపై ప్రత్యేక ద్యాస పెంచి రాబోయే తరానికి మార్గదర్శకంగా ఉండాల్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద తదితరులు పాల్గొన్నారు

## అన్యాక్రాంతం చేసి ఆక్రమించి భూమిని స్వాధీనం చేసుకోవాలి

### భూమిని కోల్పోయిన దళితులకు భూమి ఇప్పించాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని కే.వెంకటాపూర్ గ్రామానికి చెందిన దళితుల భూముల ను అన్యాక్రాంతం చేసి ఆక్రమించుకుంటున్న బేతి రామచంద్రారెడ్డి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం రోజున ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ, వెంకటాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 169, 170 లో గల 12 ఎకరాలు 20 గుంటల భూమి నీ 1975 సీలింగ్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వం కొనుగోలు చేసి గ్రామ దళితులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇచ్చినటువంటి భూమిలో ప్రస్తుతం కొద్ది మంది రైతులు నీ సాగు చేసుకుంటున్నారని అన్నారు. మిగిలిన ఎనిమిది ఎకరాల భూమిని బేతి రామచంద్రారెడ్డి అన్యాక్రాంతం చేసి ఆక్రమించుకున్నారు.ఈ భూమిని మిగిలిన దళిత కుటుంబాలకు అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆ భూమిని మిగిలిన దళిత కుటుంబాలకు న్యాయంగా వారికే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. బేతి రామచంద్రారెడ్డి కి భూమి దక్కాలని అక్కసు తో అధికారులకు పోలీసులకు డబ్బులు ఇస్తూ ఎనిమిదెకరాల భూమిని పట్టా చేసుకోవడం జరిగిందన్నారు. ఆ యొక్క భూమి గ్రామ దళితులు మాకు కావాలి అని అడిగితే అన్యాయంగా పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించుకొని కేసులు చేయడం జరుగుతుంది. ఈ గ్రామానికి చెందిన దళితులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అట్టి వ్యక్తిపై చట్టారిత చర్యలు తీసుకుంటూ కే వెంకటాపూర్ గ్రామానికి చెందిన 8 ఎకరాల భూమిని అతని నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని దళితుల పంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడి కృష్ణ జిల్లా కార్యదర్శి తొంట దుర్గాపతి మండల అధ్యక్షుడు జనగామ స్వామి పాల్గొన్నారు.

## జ్యోతిష్య భీష్మ అవార్డు గ్రహీత ప్రసాద్ శర్మకి సన్మానం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు, జ్యోతిష్య భీష్మ అవార్డు గ్రహీత ప్రసాద్ శర్మకు పాలకుర్తిలోని చండి పరమేశ్వరి పీఠం కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానం చేశారు. దేవరుప్పుల మండలం కేంద్రంలోని శ్రీచండి పరమేశ్వరి పీఠాధిపతి డా. అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతికి న్యూఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ కాన్వకేషన్ జ్యోతిష్యంలో కొన్ని సంవత్సరాలుగా చేసిన కృషికిగాను ఇంటర్నేషనల్ ఆస్ట్రోఎక్సలెన్స్ అవార్డుతోపాటుగా జ్యోతిష్య భీష్మ బిరుదును ప్రధానం చేయడంతో ఈ అవార్డును అందుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో తాళ్లపల్లి రత్నాకర్, రమేష్, చిలుకమారి సోమేశ్వర్, వరప్రసాద్, భాస్కర్, మూర్తి కుమార్, కుమార్, ముత్తోజు రాజు, పొన్నాల శోభన్, తదితరులు పాల్గొన్నారు.